ప్రజాశక్తి
శనివారం 10 డిసెంబర్ 2022 8 పేజీలు
గుంటూరు పల్నాడు





తీవ్రమైన చలిగాలులు

- 'మాండూస్' ప్రభావంతో అల్లాడుతున్న ప్రజలు
- ఒక మోస్తరుగా వర్షం-ఆందోళనలో రైతులు



వర్షం, తేమ వాతావరణానికి మిర్చి పొలంలో నల్లి ఎక్కువవుతుందనే భయంతో నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని మిర్చి పొలానికి ముందుగానే మందును పిచికారీ చేస్తున్న రైతు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారి గుంటూరు, పల్నాడు జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తుపాను ప్రభావం వల్ల వివిధ ప్రాంతాల్లో చలి గాలులు విస్తున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి జల్లులు ప్రారంభం అయ్యాయి. సాయంత్రానికి ఒక మోస్తరు వర్షం కురిసింది. చలితో కూడిన ఈదురుగాలులు పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రధానంగా వృద్దులు, పిల్లలు చలి గాలులకు అల్లాడుతున్నారు. ప్రజలు ఫ్యాన్లు వినియోగం కూడా తగ్గించారు. అయితే ఫ్యాన్ వినియోగిస్తే చలి, వినియోగించకపోతే దోమలతో అల్లాడుతున్నారు. చలి గాలుల వల్ల విద్యుత్ వినియోగం గణనీయంగా తగ్గింది. రోజుకు 20 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం కాగా ప్రస్తుతం 16 మిలియన్ యూనిట్లు వినియోగం కూడా జరగడం లేదు.

పగటి ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. పగటి ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల నుంచి 26 డిగ్రీలకు తగ్గింది. రాత్రి వేళ కనిష్ట ఉష్ణోగ్రత 21 డిగ్రీలకు తగ్గింది. మాండూస్ తుపాను దెబ్బతో తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు, మంగళగిరి, గుంటూరు నగరంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరుగా వర్షం కురిసింది. తుపాను తీరం దాటే ముందు, తరువాత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. వర్షాలు ప్రారంభం కావడంతో డెల్టా ప్రాంతంలో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే కోసి కుప్ప వేసిన వారు కొంత మంది విపత్తు నుంచి బయటపడగా కోసి పొలాల్లో ఉంచిన వారు మాత్రం నష్టపోతామని భయపడుతున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఐదు లక్షల ఏకరాల్లో వరి సాగైంది. నాలుగు లక్షల ఏకరాల్లో వరి కోతలకు సిద్ధమైన ఈ తరుణంలో తుపాను రావడం రైతులను బాగా కుంగదీసింది. డెల్టాలో వర్షాలకు కోతకు సిద్ధంగా ఉన్న వరిపైరు తడిసిపోయింది. ఇప్పటికే తేమశాతం ఎక్కువగాఉందని మిల్లర్లు ధాన్యం కొనకపోవడంతో ఇబ్బందులు పడుతున్న అన్నదాతలకు ఈ వర్షం మరింత నష్టం తెచ్చిపెట్టే సూచనలు కన్పిస్తున్నాయి. వర్షానికి తడిసిన వరిని కోసేందుకు మరికొంత సమయం అవసరం అని రైతులు చెబుతున్నారు.

ఇప్పటికే కొంత మంది రైతులు వరి కోసి నూర్పిడి చేశారు. ఆరబెట్టుకునే అవకాశం లేక అయిన కాడికి మిల్లర్లకు అమ్ముకుంటున్నారు. కొంత మంది రైతులు కోసి కుప్పవేసి గండం నుంచి బయటపడ్డామని ఊపిరి పీల్చుకుంటున్నారు. అలాగే మెట్ట ప్రాంతంలో మూడో విడత తీతలకుసిద్ధంగా ఉన్న పత్తి పైరు వర్షాలకు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు కంగారు పడుతున్నారు. వర్షాలకు పత్తి తడిసి నేలరాలిపోతోంది. మిర్చి కోయడానికి సిద్ధంగా ఉన్న సత్తెనపల్లి, పెదకూరపాడు, తాడికొండ, ప్రత్తిపాడు, గురజాల, చిలకలూరిపేట తదితర నియోజకవర్గాలపరిధిలో జల్లులకు కాయలు దెబ్బతినే అవకాశం ఉందని, ప్రధానంగా రంగు మారే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎదుగుదల దశలో ఉంది. ఇపుడు వర్షాలు కురిస్తే పంట ఉరకెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మెట్ట ప్రాంతంలో సాగుచేసిన కంది, మినుము, పెసరతో పాటు ఇతర పంటలు కూడా మరో రెండు వారాల్లో కోతలకి సిద్ధంగా ఉన్న తరుణంలో తుపాను రావడం రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది.



ఎంపీ నందిగం సురేష్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

ఎంపి సురేష్‌కు రైతు సంఘం వినతి

- ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయాలని డిమాండ్
- సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలన్న నాయకులు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఢిల్లీలో రైతు పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. రైతుల సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లేందుకు గాను బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌ను సంఘం నాయకులు రాజధాని ప్రాంతం ఉద్దండ్రాయునిపాలెంలోని ఆయన నివాసంలో శుక్రవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా అధ్వర్యంలో ఢిల్లీలో రైతుల పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని చెప్పారు. పంటలకు మద్దతు ధరలు కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీని రద్దు చేసి సంయుక్త కిసాన్ మోర్చాతో పాటు రైతుల భాగస్వామ్యంతో నూతన కమిటీ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ రుణాలు రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు-2022ను ఉపసంహరించు కావాలని కోరారు. లఖింపూర్ ఖేరి ఘటనలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్ట్ హత్య వెనుక ప్రధాన కుట్రదారు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి అజయ్ మిశ్రాను కేబినెట్ నుంచి డిస్మిస్ చెయ్యడంతో పాటు అరెస్ట్ చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు సమగ్రమైన, సమర్థ వంతమైన పంటల బీమాను అమలు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కోరారు. ఈ అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపికి అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, రాజధాని రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, నాయకులు బి.కోటేశ్వరరావు, ఎర్రపీరు పాల్గొన్నారు.

మైనార్టీల రిజర్వేషన్లను కాపాడతాం


- మళ్లీ దుల్హాన్ పథకం తీసుకొస్తాం
- అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్‌భూములు
- టిడిపి అధినేత చంద్రబాబు

వార్తలు మెయిన్‌లో

జెడ్‌పి చైర్‌పర్సన్ కుల ధ్రువీకరణపై విచారణ

అంబేద్కర్ సెంటర్‌గా లాడ్జి సెంటర్ : మేయర్

రైతు భరోసా బొక్కుడు



కార్డు సంఖ్య : 071800815632

పంట సాగు హక్కు పత్రం (CCRC)
(సాగుదారునకు ఋణ అర్హత మరియు భూ యజమానికి చట్టబద్ద హామీ)
ఆంధ్రప్రదేశ్ పంట సాగు హక్కు చట్టము 2019 సెక్షన్ 3(2) & 8(a) ప్రకారం
కాలపరిమితి : 11 నెలలు (కార్డు జారీ చేసిన తేదీ నుండి)

జిల్లా : పల్నాడు
మండలం : KAKEMPUDI గ్రామము : Oppicherla

శ్రీ కొండపల్లి అప్పారావు S/o సుబ్బయ్య చిరునామా Oppicherla (భూ యజమానికి) మరియు శ్రీ Middepogu Rajesh S/o Johnbenni (సాగుదారు) చిరునామా 00,OPPICHERLA-1,KAKEMPUDI,GUNTUR మధ్య ఈ క్రింది దాఖలా భూమి పై (29/06/2021) నుండి (29/05/2022) వరకు 11 నెలలు కాలపరిమితితో కుదిరిన ఒప్పందం పత్రం.

సాగుదారు ఆధార్ నెంబర్ : 831128451722

మొబైల్ నెంబర్ : 8008959844

లింగం : Male

కులం : SC

(సాగుదారు ఫోటో)

భూమి స్వభావం	భూ యజమాని 1 బి ఖాతా నెంబర్	సర్వే నెంబర్	భూ యజమానికి మొత్తం భూభాగము	భూ భాగము సాగుకు తీసుకున్నది
పట్టా	554	46-A	1.5500	1.01

భూ యజమానికి లేదా అధీకృతప్రతినిధి సంతకం లేదా ఎలక్ట్రానిక్ పద్ధతి అంగీకారము | సాగుదారుని సంతకం | నిర్దేశిత అధికారి గ్రామ సచివాలయం

అనర్హులు పొందారంటూ జెసికి ఫిర్యాదుతోపాటు రైతులు ఇచ్చిన సిసిఆర్‌సి నకలు

వాస్తవ సాగుదార్లయిన కౌలురైతులు గుర్తింపునకు నోచక, సాగుకు భరోసా దక్కక పెట్టుబడి కోసం అప్పుల పాలవుతుంటే.. అసలు పొలాల్లో అడుగు పెట్టని వారు మాత్రం కార్డులు పుట్టించి రైతు భరోసాను దర్జాగా బొక్కేశారు. ఇందుకు సచివాలయం, రైతుల భరోసా కేంద్రం సిబ్బందితోపాటు వాలంటీర్లు సహకరించారని, అధికార పార్టీ నాయకులే ఇందులో కీలకమని రైతులు వాపోతున్నారు.

- బోగస్ కార్డులు పుట్టించిన అక్రమార్కులు
- అందరూ అధికార పార్టీ అనుచరులే
- ప్రాథమికంగా 30 మందిని నిర్ధారించిన అధికారులు
- మూడేళ్ల అక్రమాలపై విచారణకు రైతులు డిమాండ్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కౌలురైతులను గుర్తించడంతోపాటు వారికి సాగులో సహకరించడానికి రైతు, కౌలురైతు సంఘాల ఉద్యమాలతో 2011లో అప్పటి ప్రభుత్వం కౌలురైతు చట్టం తెచ్చింది. సొంత పొలం లేకున్నా ఇతరుల వద్ద పొలాన్ని కౌలుకు తీసుకునే వారిని గుర్తించి వారికి గుర్తింపు కార్డులివ్వడం, పెట్టుబడి సాయం, రుణాల మంజూరు లక్ష్యంగా ఈ చట్టం

▶ 2లో


పనులను పరిశీలిస్తున్న రుద్రపాటి శోభాచంద్

నాడు -నేడు పనులను పరిశీలిన

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు పాఠశాలల బలోపేతానికి నాడు- నేడు కార్యక్రమం దోహదపడుతుందని పొన్నూరు మండల విద్యాశాఖ అధికారి రుద్రపాటి శోభాచంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ జరుగుతున్న నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణాల పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. ఆయనతోపాటు ప్రధానోపాధ్యాయురాలు గోగినేని సుమతి పాల్గొన్నారు

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు మృతి

ప్రజాశక్తి -తెనాలి

అనారోగ్య సమస్యలతో ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు చికిత్స పొందుతూ మతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.. పట్టణ టు టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక ఐతానగర్‌కు చెందిన గొల్లపల్లి కళ్యాణ్ (32) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథలో గురువారం ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు గుంటూరు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి చేస్తున్నారు.

ఏటిఓ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి తెనాలి

గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయుటకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు తెనాలి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రావి చినవెంకటేశ్వర్లు తెలిపారు. డ్రాఫ్స్ మెన్ సివిల్(ఒసి), ఫిట్టర్(బిసి-ఎ,బి.సి-బి), వెల్డర్(ఎస్టీ), ఎలక్ట్రిషన్(ఓసి), ఇంజనీరింగ్ డ్రాయింగ్(ఎస్సి , ఓసి), వైర్ మెన్(ఓసి-ఉమన్) రిజర్వ్ చేయబడ్డాయని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను ఈ నెల 20తేది సాయంత్రం 5 గంటల్లోగా ఉప సంచాలకులు(అప్రంటీస్), ప్రాంతీయ కార్యాలయం డిఎల్‌టి సి/ఐ టిఐ క్యాంపస్, మొదటి అంతస్తు, ఆపోజిట్ కలెక్టర్ బంగ్లా, గుంటూరు చిరునామాకు పంపాలని, వివరాలకు కార్యాలయ పనివేళల్లో సంప్రదించాల్సిందిగా కోరారు.

ఆసరా లబ్ధిదారులు సవరణలకు సంప్రదించండి

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

ఆసరా లబ్ధిదారులు బ్యాంకు ఖాతా, బ్యాంకు మార్పు లాంటి సవరణల కోసం విఓఏలు లేదా సీసీలను సంప్రదించాలని పొన్నూరు వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం ఎ. గోపి తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారుల వివరాలను ఇప్పటికే పూర్తిస్థాయిలో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈనెల 15 వరకు లబ్ధిదారుల నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే పొన్నూరు వైఎస్అర్ క్రాంతి పదం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

రైతు భరోసా బొక్కుడు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. వైసిపి అధికారంలోకి వచ్చాక ఈ చట్టంలో మార్పులు చేసింది. అప్పటి వరకూ భూ యజమానితో సంబంధం లేకుండా కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసినా వైసిపి మాత్రం భూ యజమాని అనుమతి, అంగీకారంగా సంతకం తప్పని సరి చేసింది. దీంతో కౌలురైతు గుర్తింపు కార్డు పొందడమే గగనమైంది. తమ భూములు తమకు ఎక్కడ కాకుండా పోతాయోననే భయంతో భూ యజమానులు సంతకాలు పెట్టడానికి సిద్ధమవడం లేదు. దీంతో వాస్తవ సాగుదార్లయిన కౌలురైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడిగా పెట్టుకుంటున్నారు. వారికి దక్కాల్సిన రైతు భరోసా, ఇతర ప్రోత్సాహాలకు దూరమయ్యారు. పైగా వివిధ సందర్భాల్లో నష్టాలపాలై పలువురు ఆత్మహత్యలకూ పాల్పడ్డారు.


గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడానికి జిల్లా కేంద్ర నరసరావుపేటకు వచ్చిన రైతులు (ఫైల్)

మరోవైపు అక్రమార్కులు మాత్రం సిసిఆర్‌సి కార్డులను పుట్టించుకుని అక్రమంగా లబ్ధిపొందుతున్నారు. కారంపూడి మండలం ఒప్పిచర్లలో ఈ ఏడాది ఖరీఫ్‌లో అనర్హులు కౌలురైతు గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) పొందడంతోపాటు ప్రభుత్వం ప్రతి ఏడాదీ అందించే రూ.11500 రైతు భరోసా, వడ్డీ లేని పంట రుణాలు, ఇతర రాయితీలు పొందారు. వాస్తవ సాగుదార్లకు పథకాలు వర్తింపజేయడానికి సవాలక్ష నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టే స్థానిక ఉద్యోగులు, అధికారులు.. అక్రమార్కులకు మాత్రం సహకరించారు. ఇందంతా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే జరిగిందనేది రైతుల ఆవేదన. ఒప్పిచర్లలో సుమారు 300 మంది పేర్లతో బోగస్ కార్డులు సృష్టించి ఒక్కొక్క పేరుతో రూ.11,500 చొప్పున మూడేళ్లపాటు రూ.కోటి వరకూ దండుకున్నారు. ఆలస్యంగా తెలుసుకున్న భూ యజమానులు దీనిపై ఇటీవల జిల్లాస్థాయి స్పందనలో జెసి శ్యాంప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణాధికారిగా నియమితులైన పులిచింతల డిప్యూటీ కలెక్టర్ వసంత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి మంగళ, బుధవారాల్లో క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. మంజూరైన కార్డుల ఆధారంగా ఆ కార్డుల్లో పేర్కొన్న పొలాలను పొలాలను పరిశీలించారు. వాటిని సాగు చేస్తున్న వారొకరైతే గుర్తింపు కార్డులు మాత్రం చనిపోయిన వారి పేరుతో, వాలంటీర్ల పేరుతో, సాగు చేయని స్థానికుల పేర్లతో ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. రైతు భరోసా కేంద్రంలోనూ వివరాలు సేకరించారు. ఈ ఏడాది 97 మందికి సిసిఆర్‌సిలు మంజూరు చేయగా వీరిలో 56 బోగస్ అని ప్రాథమికంగా నిర్ధారించారు. వీరిలో 30 మందితో మాట్లాడి అక్రమంగా కార్డులు పొందినట్లు నిగ్గు తేల్చగా మరో 20 మంది స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో విచారణ కొనసాగిస్తున్నారు. మరో వారంలో దీన్ని పూర్తి చేస్తామని చెబుతున్నారు.

మూడేళ్ల కార్డులపైనా విచారణ చేయాలి

ఇదిలా ఉండగా అధికారులు ఈ ఏడాది మంజూరు చేసిన 97 కార్డుల వరకే విచారణ చేస్తున్నారని, ఇది అసమగ్రమని రైతులంటున్నారు. మూడేళ్ల పాటు జారీ చేసిన లక్ష్మీపురం శివారు పొలాలకు సంబంధించిన 27 కార్డులు, ఒప్పిచర్ల పొలాలకు సంబంధించిన 296 కార్డులపైనా విచారణ చేయాలని రైతులు కాకర్ల సాంబయ్య, కొండపల్లి అప్పారావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, వట్టికొండ శ్రీనివాసరావు తదితర 60 మందికి పైగా రైతులు, రైతు, కౌలురైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. దీంతోపాటు అక్రమార్కులు పొందిన రైతు భరోసా, ఇతర పథకాల లబ్ధి సొమ్మునూ రికవరీ చేయాలని కోరుతున్నారు. తూతూ మంత్రపు విచారణతో సరిపెడితే ఆందోళన చేస్తామంటూన్నారు.

గర్భిణీలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- ఫిరంగిపురం

స్థానిక మండలంలోని నుదురుపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 71 మంది గర్భిణీలకు రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకంలో భాగంగా ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు ఈ పరీక్షలు నిర్వహిస్తారని డాక్టర్ ఫరీనా బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ యాని గ్రేస్, డాక్టర్ ఫరీనా బేగం, సిహెచ్ ఓ ఎన్ వెంకటలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్స్, వైద్యశాల సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఫరీనా బేగం

గడువులోగా రేషన్ పంపిణీ చేయకుంటే చర్యలు


అధికారులతో మాట్లాడుతున్న పద్మశ్రీ

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

అంగన్వాడీలకు సరఫరా చేసే బియ్యం, కందిపప్పు, ఆయిల్ ,నువ్వులు గడువులోగా పంపిణీ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా సప్లై ఆఫీసర్ పద్మశ్రీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు రేషన్ డీలర్ల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయింట్ నుంచి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే రేషన్ సరుకులు అందలేదన్న విషయాన్ని ఆమె గ్రహించారు. అనంతరం నిడుబ్రోలు మార్కెట్ యార్డ్‌లోని ఎమ్మెల్యే పాయింట్‌ను ఆమె పరిశీలించారు. ఈనెల 5వ తేదీ లోపు ఇవ్వాల్సిన రేషన్ సరుకులు అంగన్వాడీలకు ఎందుకు ఇవ్వలేదని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. డిఎస్ఓతో పాటు ఏఎస్ఓ లక్ష్మీనారాయణ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఏ. కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	14,178
మిర్చి ఎగుమతి	:	16,354
మిర్చి నిల్వ	:	8,313

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9000 - 24800
నెం.5	19000 - 20500
273	18000 - 21000
341	10000 - 25500
4884	14000 - 17500
సూపర్-10	10500 - 25000
నాన్ ఎసి	
తేజ	10000- 22000
బడిగి	9800 - 27000
దేవనూరు డీలక్స్	12500 - 26000
తాలుకాయలు	4,500 - 13,000
	ఎసి
334	10000 -26000
నెం.5	19000- 19000
341	20000 - 25000
తేజ	10500 -21000
బడిగి	19000-20500
తాలుకాయలు	5,000 - 12,000

ధర్నా కేసు కొట్టివేత

ప్రజాశక్తి- మంగళగిరి

పట్టణంలో 2016వ సంవత్సరంలో 4వ వార్డుకు చెందిన ఇద్దరు గిరిజన మైనర్ పిల్లలను మంగళగిరి రూరల్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించగా గిరిజన ప్రజలు, సిపిఎం నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. అప్పటి హెడ్ కానిస్టేబుల్ శాంతి కుమార్ వారిపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ కేసుకు సంబంధించి శుక్రవారం మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టులో అడిషనల్ జూనియర్ జడ్జి ప్రత్యూష కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కేసులో ముద్దాయిల తరఫున న్యాయవాది కెవి ప్రసాద్ వాదన వినిపించారు. కేసులో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగాయ్యా, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలు మరి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్నాయకులు మేకల సుబ్రహ్మణ్యం ముద్దాయిలుగా ఉన్నారు. వీరిపై పెట్టిన కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు..

మొక్కల లోడు లారీ బోల్తా

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మొక్కలలోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిన ఘటన శుక్రవారం యంటియంసి పరిధిలోని కొలనుకొండ బైపాస్ సర్వీస్ రోడ్ పై శుక్రవారం చోటు చేసుకుంది. విజయవాడ నుండి సాగర్ మీదుగా తెలంగాణ వెళ్లాల్సిన లారీ కొలనుకొండ వద్ద స్కూటర్ను ఢీ కొట్టింది. దీంతో లారీ ఒక్కసారిగా బోల్తా పడింది. స్కూటర్‌పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. లారీలోని డ్రైవర్, క్లీనర్ కు కూడా గాయాలయ్యాయి. పోలీసలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 255/2018

బిట్వీన్:
దాది అర్జునరావు ...వాది
ఎదిరి
చిల్లర శ్రీనివాసరావు ...ప్రతివాదులు

టు,
చిల్లర శ్రీనివాసరావు, తండ్రి సాంబయ్య, డోర్.నెం. 31-13-1132/97, రజకుల కాలనీ, పిచ్చుకుల గుంట, అరండల్‌పేట, 11/6 వ లైను, గుంటూరు.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.23-12-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా:23-12-2022

ఎ.విజయ కుమారి,
వాది తరపు అడ్వకేట్, తెనాలి,
సెల్.నెం.8501976789.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, పిడుగురాళ్ళ
ఓ.యస్.నెం. 190/2019

బిట్వీన్:
కొత్త హరికృష్ణ మోహనరావు, S/o. సత్యనారాయణ, హిందు, వయస్సు 64 సంవత్సరాలు, వ్యాపారం, R/o జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ టౌన్ ...వాది
మరియు
ఇమ్మడి వెంక రామాంజనేయులు, S/o.నాగేశ్వరరావు, వయస్సు 50 సంవత్సరాలు, హిందు, వ్యాపారం,R/o డోర్.నెం.12-125/3, నగర సంకీర్తన స్పిరిట్యువల్ సొసైటి ఎదురు, పిడుగురాళ్ళ టౌన్ ...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ తీసుకోనందువలన పేపరు ద్వారా ప్రకటన వేయడమైనది. పై దావా ఓ.యస్. 190/2019 లో ది.29-12-2022న ఉదయం 10-30 గంటలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా కాని లాయరు ద్వారా కాని హాజరు కావలసినదిగా తెలియపరచడమైనది. లేని పక్షంలో పై వ్యవహారము మీకు పరోక్షముగా తీర్మానము చేయబడును.

వాయిదా:29-12-2022

ఇట్లు
కరణం కాశీ విశ్వనాథం,
వాది తరపు అడ్వకేట్

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT PONNERI
(IN THE COURT OF IVth ADDITIONAL DISTRICT and SESSIONS JUDGE, PONNERI)
M.C.O.P. No. 19 of 2022

Meena and others ... Petitioners
-Vs-
Seashell Logistics and another ... Respondents

NOTICE

R-1, SEASHELL LOGISTICS,
Rep.by G. Rajesh, D.No. 25-16-27,
Srinivasa Towers, Srinivasa Rao Thota,
Guntur, A.P. - 522 004. ... 1st Respondent

Take notice that the above said **MCOP No. 19 of 2022** has filed by the petitioners for the compensation of the 1st petitioner's husband and 2nd and 3rd petitioner's father and 4th petitioner's son namely V. Arun was died as fatal accident on 18.02.2021. That the above MCOP is posted for 1st respondent's appearance on **27.01.2023** at 10.30 A.M, on that day the Ist respondent is in person or his counsel must be present before the Hon'ble Motor Accidents Claims Tribunal Ponneri at IVth additional DISTRICT and SESSIONS judge, ponneri, or otherwise the above MCOP is decided as against you by this Hon'ble Court.

V. AMMARATH GANDHI
M.R. SRIDHAR
Counsels for petitioners.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO. 267/2022

Between:
M/S. MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.K.RAMA RAO AND OTHERS ...OPPONENTS

TO
OPPONENT NO.2:
MR.SURE BALAJI, S/O.SUBBA RAO, OCC:PROP./S.KARTHIK, JEWLLERS, BACK SIDE OF SARADAMBA JEWELLERS, BALAJI COMPLEX, MAINROAD, NARASARAOPET.
OPPONENTNO.4:
MR.MARRI VENKATESWARLU, S/O. YELLAMANDA, R/O.NO.25-27-40, LAKSHMI NAGAR, 2 ND LINE, NALLAPADU ROAD, ANKIREDDYPALEM, GUNTUR RURAL MANDAL GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2 and 4 of you and 6 others for recovery of Rs.22,78,170/- (Rupees TWENTY TWO LAKHS SEVENTY EIGHT THOUSAND ONE HUNDRED AND SEVENTY) and the same is posted to 19-12-2022 for the appearance of you i.e., Opponent Nos.2 and 4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO. 265/2022

Between:
M/S. MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.SK.KARIMULLA AND OTHERS ...OPPONENTS

TO
OPPONENT NO.2:
MR.CH.SIVA SREENU BABU, S/O.CH.V.RAO. R/O.D.NO.25-17-19/1, SRINIVASA RAO PET, 7 TH LINE, NEAR CHUTTUGUNTA, GUNTUR.
OPPONENTNO.3:
MR.ALLASIVANAGESWARARAO, S/O.A.SAMBASIVA RAO,W/AS.JR.ASST., ESTABLISHMENT SECTION, GHMC, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2 and 3 of you and 4 others for recovery of Rs.3,17,186/- (Rupees THREE LAKHS SEVENTEEN THOUSAND ONE HUNDRED AND EIGHTY SIX ONLY) and the same is posted to 19-12-2022 for the appearance of you i.e., Opponent Nos.2 and 3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

మహారాజశ్రీ తెనాలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 6/2022

బిట్వీన్:
Nyshadam Padmavathi Bai and another ...వాదులు
ఎదిరి
Nyshadam Krishna Mohan and another ...ప్రతివాదులు

To,
D1. Nyshadam Krishna Mohan, S/o. Late Murahari Rao, Opp to Rama Tea Hotel, Near Potti Sriramulu Statue, Kothapet, Tenali.
D2. Nyshadam Bhaskar, S/o. Late Murahari Rao, C/o Nyshadam Krishna Mohan, Opp to Rama Tea Hotel, Near Potti Sriramulu Statue, Kothapet, Tenali.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.22-12-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా:22-12-2022

వి.బి.సుమంత్
జె.శివ గణేష్,
అడ్వకేట్స్, తెనాలి,
సెల్.నెం.9440266919.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO. 266/2022

Between:
M/S. MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.N.RAVINDRA KUMAR AND OTHERS ...OPPONENTS

TO
OPPONENT NO.4:
MR.SATHUPATI RAMA KOTESWARA RAO, S/O.S.CH.KILLAIAH, W/AS.SEC.GR.TEACHER, MPP SCHOOL, R R CENTER, KONDAMODU (P), PIDUGURALLA (M) PRESENT PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent Nos.4 of you and 4 others for recovery of Rs.10,54,830 /- (Rupees TEN LAKHS FIFTY FOUR THOUSAND EIGHT HUNDRED AND THIRTY ONLY) and the same is posted to 19-12-2022 for the appearance of you i.e., Opponent No.4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

మహారాజశ్రీ మోటారు యాక్సిడెంట్స్ క్లెమ్స్ ట్రిబ్యునల్, ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ వారి కోర్టు పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

M.V.O.P.No. 855/2019

షేక్ బాజీ బాబా వగైరా **...పిటీషనర్లు**
మరియు
సిరిపురపు శివ కృష్ణ @ శివ వెంకట రమణ (died) వగైరాలు **...రెస్పాండెంట్స్**

2వ రెస్పాండెంటు:
సూరంపూడి వెంకట రమణ, తండ్రి: సత్తిరాజు, వోనరు ఆఫ్ ట్రావెల్ బస్ నం. AP 16 TC 2244, R/o. D.No. 43-106/1-53A, వనపల్లివారి వీధి, విజయవాడ - 520015, కృష్ణ జిల్లా.

పై నంబరు గ్రంధములో పిటీషనర్లు తమ కుమారుడు లారీ ఆక్సిడెంట్‌లో మరణించినందున నష్టపరిహారము కోరుతూ మీపై పై నంబరులో పిటీషను దాఖలు చేసినందున మీకు ఎన్ని సార్లు కోర్టుద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకోనందున మీ హాజరు నిమిత్తం **ది.28-12-2022వ తేదీన వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలెను.** లేనియెడల శ్రీ కోర్టు వారు పై కేసును మీ పరోక్షముగా తీర్మానించగలరని తెలియచేయటమైనది.

శ్రీమతి డి.ఎస్.ఎల్.తులసిదేవి
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు.
05-12-22. సెల్: 98853 86545

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO. 268/2022

Between:
M/S. MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.N.VENU GOPALA RAO AND OTHERS ...OPPONENTS

TO
OPPONENT NO.1:
MR. NATHANI VENU GOPALA RAO, S/O. HANUMANTHA RAO, R/O.D.NO.12-5-1, NEAR ST.ANN'S SCHOOL, PRAKASH NAGAR, NARASARAOPET.
OPPONENT NO.2:
MR. NATHANI MEENAKSHI, W/O.N.VENU GOPALA RAO, D.NO.12-5-1, NEAR ST.ANN'S SCHOOL, PRAKASH NAGAR, NARASARAOPET.
OPPONENT NO.4:
MR. KOTHAMASU AMARESWARA RAO, S/O.SAMBASIVA RAO, R/O.F.NO.105, D.NO.2-15-57/3, TIRUMALA APARTMENTS, RAJAGARIKOTA, NARASARAOPET.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1, 2 and 4 of you and 4 others for recovery of Rs.22,85,083/- (Rupees TWENTY TWO LAKHS EIGHTY FIVE THOUSAND AND EIGHTY THREE ONLY) and the same is posted to 19-12-2022 for the appearance of you i.e., Opponent Nos.1,2 and 4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO. 269/2022

Between:
M/S. MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.K.RAMA RAO AND OTHERS ...OPPONENTS

TO
OPPONENT NO.2:
MR.NUTHALAPATI SRIKANTH KRISHNA, S/O.VEERAIAH, R/O.D.NO. 12-24, OPP.KAVERI TOWERS, SRINIVASA NAGAR, NARASARAOPET.
OPPONENT NO.3:
MR. SADINENI SURESH BABU, S/O. RAMULU, R/O.F.NO.402' SAI BRUNDAVANANAM APARTMENTS, RAMIREDDY PET,NARASARAO PET.
OPPONENT NO.5:
MR. BONTHU RAGHAVA RAO, S/O. HANUMANTHA RAO, RO.D.NO.3-11-1, YALAMANDA (P), NARASARAOPET (M), PRESENT PALNASU DIST.
OPPONENT NO.7:
MRS.NUTHALAPATI NAGAVANI, W/O.N.SRIKANTH KRISHNA, R/O.D.NO.12-24, OPP.KAVERI TOWERS, SRINIVASA NAGAR, NARASARAOPET.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2, 3, 5 and 7 of you and 3 others for recovery of Rs.4,80,585/- (Rupees FOUR LAKHS EIGHTY THOUSAND FIVE HUNDRED AND EIGHTY FIVE ONLY) and the same is posted to 19-12-2022 for the appearance of you i.e., Opponent Nos.2, 3 ,5 and 7 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

Notice
IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE::TENALI
I.A.No:511 /2022 in I.A.No:178/2014 in O.S. No: 213 / 2011

Between:
1)Pagadala Mahalakshmi (Died),
2)Vanga Leela Padmavathi ... Petitioners
And
Pasupulati Mallikharjuna Rao & Others ...Respondents

To,
R-7: Pasupulati Nageswara Rao, S/o.Seetharamaiah,R/o.Flat No: 202,Sai Balaji Towers ,Labbipet,Vijayawada, Krishna Dist.
R-8: Pasupulati Subba Rao, S/o.Seetharamaiah R/o.Door No:21-10-3/25/4C,Sreenagar,Vijayawada, Krishna Dist.
R-15: Mathe Anitha,Wo.Radha Krishna .R/o.Door No: 1-27-36/1,Medisettyvari Street, Tenali,Guntur Dt.

పై నెంబరు I.A.No:511/2022 పిటీషన్ ను LR పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యమును క్షమించమని కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 15-12-2022 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 15-12-2022

M.A.SHARIF,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
రైలుపేట, గుంటూరు.

Notice
IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE::TENALI
I.A.No:510/2022 in I.A.No:178/2014 in O.S. No: 213 / 2011

Between:
1)Pagadala Mahalakshmi (Died),
2)Vanga Leela Padmavathi ...Petitioners
And
Pasupulati Mallikharjuna Rao &Others ...Respondents

To,
R-7: Pasupulati Nageswara Rao, S/o.Seetharamaiah, R/o.Flat No: 202, Sai Balaji Towers, Labbipet, Vijayawada, Krishna Dist.
R-8: Pasupulati Subba Rao, S/o.Seetharamaiah R/o.Door No:21-10-3/25/4C, Sreenagar,Vijayawada, Krishna Dist.
R-15: Mathe Anitha, Wo.Radha Krishna, R/o.Door No: 1-27-36/1, Medisettyvari Street, Tenali, Guntur Dt.

పై నెంబరు I.A.No:510/2022 పిటీషన్ ను Set aside abatement కొరకు దాఖలు చేయగా సదరు పిటీషన్ లో రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 15-12-2022 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 15-12-2022

M.A.SHARIF,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
రైలుపేట, గుంటూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO. 261/2022

Between:
M/S. MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.K.BHASKARA CHARI AND OTHERS ...OPPONENTS

TO
OPPONENT NO.4:
MR.SATHUPATI RAMA KOTESWARA RAO, S/O.S.CH.KILLAIAH, W/AS.SEC.GR. TEACHER, MPP SCHOOL, R R CENTER, KONDAMODU (P), PIDUGURALLA (M), PRESENT PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent Nos.4 of you and 3 others for recovery of Rs.2,60,723/- (Rupees TWO LAKHS SIXTY THOUSAND SEVEN HUNDRED AND TWENTY THREE ONLY) and the same is posted to 19-12-2022 for the appearance of you i.e., Opponent No.4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న బి.వసంత్ కుమార్

కళాఉత్సవ్‌లో బొగ్గరం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-ఈపూరు

ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో మండలంలోని బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.వసంత్‌కుమార్ ప్రథమ స్థానం సాధించినట్లు హెచ్‌ఎం సిహెచ్ వీరప్పయ్య తెలిపారు. ఈనెల 12, 13 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ఏకపాత్రాభినయంలో విభాగంలో పాల్గొనేందుకు వసంత్ కుమార్ అర్హత సాధించినట్లు చెప్పారు. ఈ మేరకు పత్రాన్ని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ నుండి వసంత్‌కుమార్ అందుకున్నట్లు గైడ్, ఉపాధ్యాయుడు జె.శ్రీనివాసరావు తెలిపారు.



గ్రామస్తులకు కరపత్రాలు అందిస్తున్న మంత్రి అంబటి

ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల వద్దకు

ముప్పాళ్లలో గడపగడపకులో మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చారిత్రాత్మకమని, ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల వద్దకెళ్లి వారికి సంక్షేమం అందించామని ధైర్యంగా చెప్పగలుగుతున్నామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండల కేంద్రమైనా ముప్పాళ్లలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను ఇచ్చారు. ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున ప్రభుత్వం ఇస్తున్న నిధులతో సిసి రోడ్లు, డ్రెయినేజీ కాల్వలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసుకోవాలని, ఇతర సమస్యలు పరిష్కరించుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతానికిపైగా అమలు చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సతీష్, ఎంపిపి ఎం.పద్మ, జెడ్‌పిటిసి ఎస్.చంద్రకళ, తహశీల్దార్ భవానీశంకర్, ఎంపిడిఒ పుట్టారెడ్డి, నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి, ఎస్.గోపాలరావు, జి.అప్పమ్మ, వెంకటప్పారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పి.సైదావలి, షేక్ బాజి, ఎన్.సుబ్బారావు, బుజ్జి, కృపారావు పాల్గొన్నారు.

హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డికి గ్లోబల్ హ్యూమన్ రైట్స్‌ట్రస్ట్ అవార్డు

ప్రజాశక్తి - అమరావతి

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని మునుగోడు జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డికి గ్లోబల్ హ్యూమన్ రైట్స్‌ట్రస్ట్ 'మోస్ట్ ఇన్‌స్పైరింగ్ బెస్ట్ టీచర్ ఆఫ్ ది ఇయర్-2022' అవార్డును ప్రకటించింది. సమాజానికి, ముఖ్యంగా విద్యారంగానికి ఆదర్శప్రాయమైన కృషి చేస్తున్నందుకు ఈ అవార్డును ప్రకటించింది.శ్రీనివాసరెడ్డికి అవార్డుపై గుంటూరు జిల్లా ప్రధానోపాధ్యాయులు సంఘ అధ్యక్షులు ఎ.తిరుమలేష్, పేరేంట్స్ కమిటీ చైర్మన్ ఎస్‌కెఎ సలావుద్దీన్, విద్యావేత్త బి.శివరామయ్య, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.





గౌరవంగా జీవించగలగడమే మానవహక్కు

గుంటూరు జిల్లా కోర్టు సివిల్ జడ్జి రత్నకుమార్

ప్రజాశక్తి - అమరావతి

అందరికీ జీవించే స్వేచ్ఛ, గౌరవం, సమానత్వం ఉంటేనే వాటిని మానవ హక్కులు అంటారని గుంటూరు జిల్లా కోర్టు సివిల్ జడ్జి రత్నకుమార్ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అమరావతిలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ వద్ద విచారణ గురువులు ఫాదర్ భాస్కర్, ఎస్‌ఐలు కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సిస్టర్లు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పల్లోటి జూనియర్ కళాశాల, సెయింట్ అగస్టీన్ పాఠశాల, గురుకుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గుడ్‌షెపర్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మానవ హక్కుల దినోత్సవం బహిరంగ సభకు సంస్థ కో-ఆర్డినేటర్ టి.లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సివిల్ జడ్జి రత్నకుమార్ మాట్లాడుతూ 1949 డిసెంబర్ 10 నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలు అందరికీ సమానమే అన్నారు. ఒక వ్యక్తి తప్పు చేస్తే వెంటనే శిక్ష అమలు చేస్తే ఆ వ్యక్తి ఇంకొక తప్పు చేయరని చెప్పారు. ఐసిడిఎస్ సిడిపిఒ ఇందిర మాట్లాడుతూ లింగ వివక్షత మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. గుడ్‌షెపర్డ్ డైరెక్టర్ సిస్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టకపోతే మానవ హక్కుల ఉల్లంఘన జరిగినట్లే అని అన్నారు. అమ్మాయికి 18 ఏళ్లు నిండినతర్వాతే పెళ్లి చేయాలని చట్టం చెబుతున్నా బాల్యవివాహాలు జరుగుతుండడం బాధాకరమన్నారు. సిస్టర్ డియానా మాట్లాడుతూ ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఫిర్యాదు చేయడం నేర్చుకోవాలని చెప్పారు. ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులను కల్పించిందన్నారు. వాటికి భంగం కలిగితే కోర్టులో కేసు వేయవచ్చని వివరించారు. చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ సమీర్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులున్నా 1098 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. కార్యక్రమంలో డిసిపిఒ విజయ్ కుమార్, రవిశేఖర్, అమరావతి, పెదకూరపాడు, క్రోసూరు మండలాల నుంచి మహిళలు పాల్గొన్నారు.



నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని మిర్చిపొలం

ఆందోళనలో మిర్చి రైతులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని మిర్చి, శనగ, పత్తి తదితర పంటలు సాగుచేసిన రైతులు తుపాను నేపథ్యంలో ఆందోళనకు గురవుతున్నారు. మండలంలో శుక్రవారం సాయంత్రం నుండి చిరుజల్లులు ప్రారంభమయ్యాయి. దీనివల్ల మిర్చి పంట దెబ్బతింటుందనే భయం రైతులను వెంటాడుతోంది. ఈ పంట సాగుకు రైతులు ఇప్పటికే ఎకరాకు రూ.90 వేలకుపైగానే పెట్టుబడి పెట్టారు. మంచి పూత, పిందె, కాయ స్థితికి చేరుకుంది. రెండేళ్ల నుండి వరుస నష్టాలను చవిచూస్తున్న రైతులకు ప్రభుత్వ నుండి సాయమేమీ అందలేదు. పైగా ఇప్పటికే బొబ్బర తెగులు, పూతలో పురుగు ఆశిస్తుండడంతో వాటిని నివారించడం ఎలాగ? దిగుబడి తగ్గకుండా చూసుకోవడం ఎలాగ? అని నానా హైరానా పడుతున్నారు. ఈ నే పథ్యంలో వర్ష సూచన, వాతవారణం చల్లగా మారడంతో ఈ పరిస్థితి తెగుళ్ల కూడా మరింతగా పెరిగే అవకాశాలు ఉంటాయని రైతులు వాపోతున్నారు.

సెపక్‌తక్రా, రగ్బీ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని అండర్-14, అండర్-17 సెపక్ తక్రా, రగ్బీ బాల, బాలికల జిల్లా జట్ల ఎంపికలు చేపట్టారు. మండలంలోని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శుక్రవారం నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చినవారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. వీరు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటారని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. సెపక్ తక్రా జట్ల ఎంపికలకు ఎస్.లక్ష్మీ కుమారి, ఎల్.పిచ్చయ్య కె.శశికళ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. రగ్బీ జట్ల ఎంపికలకు జె.రమణమ్మ, పి.రమాదేవిభాయి, ఎంఎస్‌కె మహబూబి కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరెడ్డి సీనియర్ క్రీడాకారులు వై.చిరంజీవి, కె.రవి పాల్గొన్నారు.



సెపక్‌తక్రా, రగ్బీ జిల్లా జట్లకు ఎంపికైన బాలబాలికలు



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఏవో డి.కృష్ణయ్య, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ టి.ఏడుకొండలు తదితరులు

రైతు గ్రూపులకు కిసాన్ డ్రోన్లు

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ టి.ఏడుకొండలు అధ్యక్షత ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య మాట్లాడుతూ వైఎస్‌ఆర్ యంత్రసేవ పథకం కింద కిసాన్ డ్రోన్లు అందిస్తామని, ఇందుకోసం రైతు భరోసా కేంద్రాల్లో యంత్రసేవ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కేంద్రాల్లో పని చేయడానికి ఇంటర్ చదివిన ఒకర్ని శిక్షణకు పంపుతామన్నారు. యంత్రాలు కావాల్సిన రైతులు గ్రూపుగా ఏర్పడి రైతు భరోసా కేంద్రంలో సంప్రదిస్తే అర్హులకు 40 శాంత రాయితీపై డ్రోన్‌లు అందిస్తామన్నారు. వీటి ద్వారా తక్కువ సమయంలోనే ఎక్కువ విస్తీర్ణంలో పొలాలకు మందులు పిచికారీ చేయొచ్చని వివరించారు. రైతు భరోసా కేంద్రాల్లోనే ధాన్యాన్ని కొంటామని 'ఎ' గ్రేడు ధాన్యం బస్తా (75 కిలోలు)కు రూ.1545, సాధారణ రకానికి రూ.1530 చొప్పున మద్దతు ధర చెల్లిస్తామన్నారు. ఖరీఫ్ ఈ-క్రాప్ పత్రాలను రైతు భరోసా కేంద్రాల్లోనే మంజూరు చేస్తారని, పంటల బీమా కింద పంట కోత ప్రయోగాల నిర్వహిస్తామని చెప్పడంతోపాటు వివిధ పైర్లలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో కె.రాంబాబు, బి.లక్ష్మా నాయక్, బిఎస్‌కె బూరెసైదా పాల్గొన్నారు.



సత్కారం పొందుతున్న డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి

ఉత్తమ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సత్కారం

ప్రజాశక్తి - అమరావతి

రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన అమరావతి మండలంలోని ఉపాధ్యాయులను యుటిఎఫ్ ఆధ్వర్యంలో సత్కరించారు. మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీరామకృష్ణా హిందూ హైస్కూల్లో గురువారం రాత్రి నిర్వహించిన యుటిఎఫ్ మండల శాఖ సమావేశం అనంతరం నిర్వహించిన సత్కార సభలో రాష్ట్ర ఉర్దు అకాడమీ ద్వారా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన షేక్ షాయిద్ ఆలీ, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు ఎం.పురుషోత్తం ప్రసాద్, అధ్యక్షులు ఎస్‌కె ఎమ్‌డి రఫీ, ప్రధాన కార్యదర్శి జి.సుబ్బారావు, సహాధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షులు సిహెచ్ అలివేలు మంగమ్మ, ట్రెజరర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూ రికార్డులు సక్రమంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో క్షేత్రస్థాయిలో భూ రికార్డుల స్వచ్ఛీకరణను రెవెన్యూ అధికారులు సక్రమంగా నిర్వహించటం ద్వారా భూముల రీసర్వే ప్రక్రియ నిర్దేశించిన సమయంలో పూర్తి చేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం, క్షేత్రస్థాయిలో భూ రికార్డుల స్వచ్ఛీకరణపై రెవెన్యూ, సర్వే అధికారులకు నిర్వహించిన శిక్షణలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మతో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో భూ యజమానులకు సంబంధించి సబ్ డివిజన్ చేసిన సర్వే నెంబరు, విస్తీర్ణం, భూమి స్వభావం, వర్గీకరణ, పేరు వెబ్ ల్యాండ్‌లో ఖచ్చితంగా నమోదు చేసేందుకే భూముల రీసర్వే కంటే ముందస్తుగా క్షేత్రస్థాయిలో భూరికార్డుల స్వచ్ఛీకరణను ప్రతి గ్రామంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి ఒక కోర్ టీం ఏర్పాటు చేసి గ్రామంలోని రెవెన్యూ, సర్వేయర్‌తో పాటు ఇంజినీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ సహకారంతో ఎప్‌పీఓఎల్‌ఆర్‌ను నిర్వహించటం జరుగుతుందని, దీని కోసం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ అవసరమైన



రికార్డులతో పొరపాట్లకు తావు లేకుండా భూ రికార్డుల స్వచ్ఛీకరణ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉత్పన్నమైన సమస్యలను ఎప్పటికప్పుడు తహశీల్దారు దష్టికి తీసుకురావాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను రెవెన్యూ డివిజన్ స్థాయికి, జిల్లా స్థాయికి తీసుకొని వస్తే పరిష్కరించటం జరుగుతుందన్నారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణ అనేక పర్యాలు నిర్వహించినా గ్రామ స్థాయిలో సిబ్బంది కొరత వలన ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదన్నారు. ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి రావటంతో ప్రతి గ్రామానికి సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, ఇతర ఉద్యోగులు ఉన్నందున ఎప్‌పీఓఎల్‌ఆర్‌ను బాధ్యత నిర్వహించి నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలన్నారు. అదే విధంగా మాండస్ తుఫాను ప్రభావం ప్రస్తుతం జిల్లాకు పెద్దగా లేనప్పటికి, గ్రామాల్లో రెవెన్యూ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు వ్యవసాయ శాఖను సమన్వయం చేసుకుంటూ సిద్ధంగా ఉండాలని తహశీల్దార్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో భూరికార్డుల స్వచ్ఛీకరణ సక్రమంగా లేక పోవటం వలన పైలెట్ ప్రాజెక్టు క్రింద భూముల రీ సర్వే జరిగిన గ్రామాల్లో అనేక తప్పిదాలను గుర్తించటం జరిగిందని, అటువంటివి తిరిగి పునరావత్తం కాకుండా ఉండేందుకు ఎప్‌పీఓఎల్‌ఆర్‌ను నిర్వహించటం జరుగుతుందన్నారు. సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత, ఆర్‌డిఓ ప్రభాకర్‌రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన మర్రి రాజశేఖర్

ప్రజాశక్తి-తెనాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం ముగిసింది. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షతన స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన సభా వేదికపై శుక్రవారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. వైసిపి సీనియర్ నాయకులు మర్రి రాజశేఖర్ పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షత వహించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం గతంలో ఎన్నడూ కనీ, విని ఎరుగని రీతిలో పనిచేస్తోందన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తోందన్నారు. అలాగే ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని, విత్తనం నుంచి పంట దిగుబడి, పంట కొనుగోలు వరకూ రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సేవలందుతున్నాయన్నారు. నూతన పాలకవర్గం యార్డు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వైసిపి ప్రభుత్వం రైతు సంక్షేమం కోరి సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ క్రాప్ నమోదుతో రైతులను పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన పాలక వర్గం ఇదే..

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో నియోజకవర్గంలోని తెనాలి, కొల్లిపర మండలాలకు ప్రాధాన్యత కల్పించారు. చైర్‌పర్సన్‌గా కొల్లిపర మండలానికి చెందిన అవుతు సీత, వైస్ చైర్మన్‌గా తెనాలికి చెందిన వంపుగళ్ళ కృష్ణ, సభ్యులుగా రేపూడి జ్యోత్స్న, భట్టిప్రోలు వెంకటలక్ష్మి, వూరబండి ఆదిలక్ష్మి, రావి ప్రశాంతి, బాలరాజు నాగమణి, ధరణికోట నాగమల్లేశ్వరి, మాలౌతు భిక్షాలు నాయక్, యల్లావుల వివి మోహనరావు, అబ్దుల్ ఖాదర్ జిలాని, తులాబందుల కోటేశ్వరరావు, గాజుల తులసి భగవానులు, అచ్యుత సాంబశివరావు, తాడిపర్తి హరిప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమలో చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం, ఏడిఏ వెంకటేశ్వర్లు, ఏవో జి.ప్రేమ్‌సాగర్, యార్డు కార్యదర్శి సుబ్బారావు, ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటిసి పిల్లి ఉమాప్రణతి తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేయిస్తున్న మర్రి రాజశేఖర్, పక్కనే ఎమ్మెల్యే శివకుమార్

నలుగురు మంత్రులూ గైర్హాజరు..

మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి నలుగురు మంత్రులు హాజరౌతున్నట్లు ప్రచారం గుప్పించారు. ముఖ్యంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు, మర్కెటింగ్ శాఖామాత్యులు కాకాని గోవర్ధనరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ మేరుగ నాగార్జున, ఇరిగేషన్ శాఖామంత్రి అంబటి రాంబాబు పాల్గొననున్నట్లు ప్రచారం సాగింది. ఎంతో ఆర్భాటంగా కార్యక్రమం జరుగుతుందని అందరూ ఊహిస్తే, మంత్రులు ఏ ఒక్కరూ హాజరు కాకపోవటం నూతన పాలకవర్గానికి, నాయకులకు నిరాశే మిగిల్చింది. చివరకు మాజీ ఎమ్మెల్యే, వైసిపి సీనియర్ నేత మర్రి రాజశేఖర్‌తోనే ప్రమాణ స్వీకారం ముగిసింది.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు

ఇంటెల్ హైస్కూలు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఇంటిల్ హై స్కూల్ విద్యార్థిని భానుప్రియ రాష్ట్రస్థాయి అండర్-17 ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయ కుమార్ తెలిపారు. ఇటీవల సత్తెనపల్లి రూరల్ మండలం కొమెరపూడిలో రాష్ట్రస్థాయి ఎంపికలు జరిగాయి. ఈ పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని భానుప్రియ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో, ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున ఆడేందుకు ఎంపికయ్యిందన్నారు. డిసెంబర్ 10-13తేదీలలో కడపలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా హై స్కూల్లో శుక్రవారం రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపికైన క్రీడాకారిణి భానుప్రియకు అభినందన సభ జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంటెల్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. క్రీడలో శారీరక మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె రాణి జయ కుమార్, ఫుట్‌బాల్ కోచ్ రూప వర్ధన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రన్ను, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



భానుప్రియకు ఫుట్‌బాల్ అందజేస్తున్న డైరెక్టర్ డాక్టర్ జయ కుమార్


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ తదితరులు

డైట్ కళాశాలలో కళాఉత్సవ్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఉమ్మడి గుంటూరు జిల్లా 2022 కళా ఉత్సవ్ జిల్లా స్థాయి పోటీలు ప్రతిపాడు మండల పరిధిలోని డైట్ జిల్లా విద్యా శిక్షణా సంస్థలో శుక్రవారం నిర్వహించారు. సత్తెనపల్లి, నరసరావుపేట, గుంటూరు, తెనాలి, బాపట్ల డివిజన్ స్థాయిలో విజేతలైన 9,10 తరగతుల విద్యార్థులు 41 మంది పాల్గొన్నారు. వీరికి క్లాసికల్ డాన్స్, ఫోక్ డాన్స్, సోలో డ్రామా, బొమ్మల తయారీ, విజువల్ ఆర్ట్స్, పోటీలు నిర్వహించారు. క్లాసికల్ డాన్స్‌లో తేజో తన్మయ, ఫోక్ డాన్స్‌లో భాగ్యశ్రీ, సోలో డ్రామా షహీన్ (ఝాన్సీ లక్ష్మీబాయి), సోలో డ్రామా నాగ వసంత కుమార్ (సోల్జర్), క్లాసికల్ సాంగ్స్ రుషి వర్ధిని, ఫోక్ సాంగ్స్ హెప్సిబా, శాంతిరాజు, బొమ్మల తయారీ ఎం శివన్నారాయణ, బి శిరీష, విజువల్ ఆర్ట్స్ ఎం కేజీయ, ఎం నరసింహారావు గెలుపొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎం సుభాని తెలిపారు.

విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాయపూడి విద్యుత్ సెక్షన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ విజిలెన్స్ అధికారుల బృందాలు శుక్రవారం తనిఖీలు నిర్వహించాయి. 39 బృందాలుగా ఏర్పడి 3116 విద్యుత్ సర్వీస్ లను తనిఖీ చేయగా 63 మంది ఓవర్ లోడు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అందుకు గాను రూ. 2.04 లక్షలు అపరాధ రుసుం విధించడం జరిగింది. ఆగిపోయిన రెండు విద్యుత్ మీటర్ల స్థానంలో కొత్తవి అమర్చడం జరిగిందని అధికారులు తెలిపారు. సిఆర్‌డిఎ ఎస్ఈ సత్యానందం పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో విజిలెన్స్ ఈఈ కె వి ఎల్ ఎం మూర్తి,ఈ ఈ పి విజయ్ కుమార్,డిఇ, ఎఇ లు పాల్గొన్నారు.



ప్రతి సమస్యా పరిష్కారం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి- దుగ్గిరాల

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, చిన్నచిన్న సమస్యలైతే ఇప్పుడే పరిష్కరిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామి ఇచ్చారు. శుక్రవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెనుమూలి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా అన్ని సమస్యలు రాసుకుంటూ ప్రజలకు భరోసానిచ్చారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ గొడుగు లేకుండానే ప్రతి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. మరో పక్క కరెంటు కూడా తీసివేయడంతో చికటిలోనే గ్రామంలో పర్యటించారు. వృద్ధులు తమ పెన్షన్లు నిలిపివేశారని, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ సరిగా లేదని, గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు బిల్లులు రావడం లేదని ప్రజలు ఆయన వద్ద వాపోయారు. వైసిపి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వకుంటే అక్రమ కేసులు పెడుతున్నారని పలువురు ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి సమస్యను పరిష్కరింస్తాని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు, మండల అధ్యక్షులు కేశంనేని అనిత, పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ పి. శ్రీనివాసరావు, టి.బాపనయ్య , మహమ్మద్ ఇబ్రహీం, ఎండి నిజాముద్దీన్, షేక్ కరీముల్లా, వి. కోటేశ్వరావు, టి.సీతారామయ్య, ఎన్. రవిబాబు పాల్గొన్నారు.


విజ్ఞాన్ సంస్థల అధినేత రత్తయ్యను అభినందిస్తున్న హెచ్‌డిఎఫ్‌సి సిబ్బంది

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిబ్బంది రక్తదానం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలోని హెచ్‌డిఎఫ్‌సి మెయిన్ బ్రాంచిలో శుక్రవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావురత్తయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం దాదాపు ప్రాణదానం వంటిదని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయొచ్చన్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రతిఏటా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కె.తారకరామారావు, సిహెచ్.రోహిణి కుమార్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన చేస్తున్న మహిళలు, డిబిఆర్‌సి సభ్యులు

దాడులకు వ్యతిరేకంగా స్త్రీచైతన్యం పెరగాలి

ప్రజాశక్తి - ముప్పాళ్ల

స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా ప్రచార ఉద్యమంపై మండలంలోని చాగంటివారిపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కో-ఆర్డినేటర్ ఎం.వెంకటరమణ అధ్యక్షత వహించగా ఎంపిఎం బాలస్వామి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాల్లో స్త్రీలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, గృహహింస, లైంగిక దాడులు అధికమయ్యాయని చెప్పారు. ఈ పరిస్థితులలో మార్పు రావాలని, అందుకు స్త్రీలు చైతన్యవంతం కావాలని అన్నారు. వెంకటరమణ మాట్లాడుతూ కఠిన చట్టాలున్నా వాటి అమలులో లోపం వల్ల స్త్రీలపై దాడులు ఆగడం లేదన్నారు. అనంతరం ప్రదర్శన చేశారు. వెటర్నరీ డాక్టర్స్ కరుణాకర్‌రెడ్డి, పుల్లారెడ్డి, నాయకులు రాములమ్మ, మహిళలు పాల్గొన్నారు.



పౌష్టికాహారం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

గర్భిణులకు పౌష్టికాహారం అందచేత

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య పరీక్షల నిమిత్తం వివిధ గ్రామాల నుండి వచ్చిన 50 మంది గర్భిణులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందచేశారు. రెండేళ్ల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు బి.కిరణ్ తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు పార్మాసిస్ట్ సత్యనారాయణ, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు బ్రహ్మారెడ్డి నివాళి


ప్రజాశక్తి - విజయపురిసౌత్

శబరిమల యాత్రకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మాచర్ల మండలం కొప్పునూరుకు చెందిన టిడిపి కార్యకర్త మట్టా వేణుకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. వేణు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనే వేణు మృతి పార్టీకి తీరనిలోటన్నారు. వేణు ఇద్దరి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్‌లో చదివిస్తామని, ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, ఆర్థికంగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే వేణు భార్యకు ఉద్యోగం ఇస్తామన్నారు. నివాళులర్పించిన వారిలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ కె.శివారెడ్డి, జె.అంజి, భాస్కర్‌రెడ్డి, ఎ.కోటయ్య, రామచందర్, కుమార్ తదితరులున్నారు.



విఆర్‌ఒల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ముప్పాళ్ల



ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మండల కమిటీ సమావేశం మండల కేంద్రమైన ముప్పాళ్లలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఎన్నికల పర్యవేక్షకులు ఎస్.వంశీకృష్ణ మోహన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా కొండా అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సిహెచ్. సుభాషిణి, కార్యదర్శిగా జాన్‌హుస్సేన్, సంయుక్త కార్యదర్శిగా హరిబాబు, కోశాధికారిగా బెల్లంకొండ హరిప్రసాద్ ఎన్నికయ్యారు. సంయుక్త ఎన్నికల పర్యవేక్షకులుగా నాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి మాబువలి వ్యవహరించగా విఆర్‌ఒలు సంజీవరావు, జనార్ధన్‌రావు, సుమతి, దాసు, రోశయ్య, మల్లికార్జునరావు పాల్గొన్నారు. నూతన కమిటీని తహశీల్దార్ భవానీ శంకర్ అభినందించారు.

సాతులూరు జెడ్‌పి పాఠశాల ఉపాధ్యాయురాలు నాగమల్లీశ్వరి మృతి


ప్రజాశక్తి - నాదెండ్ల



మండలంలోని సాతులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా పండితురాలిగా పనిచేస్తున్న వై.నాగమల్లేశ్వరి శుక్రవారం హఠాన్మరణం చెందారు. అంత్యక్రియలు శనివారం ఉదయం 9 గంటలకు యడ్లపాడు మండలం తుర్లపాడులో నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు.

ఈపూరు మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్‌గా రాఘవమ్మ

ప్రజాశక్తి–ఈపూరు



చుండూరు వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే


నూతన ఛైర్‌పర్సన్ చుండూరు రాఘవమ్మ

ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మార్కెట్ యార్డ్ సెక్రటరి పి.మురళీధర్ శుక్రవారం తెలిపారు. గౌరవ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు, ఛైర్‌పర్సన్‌గా శావల్యాపురం మండలం కారుమంచికి చెందిన చుండూరి రాఘవమ్మ వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్‌గా బొల్లాపల్లి మండలం మేళ్లవాగుకు చెందిన బేలం శ్రీరామరెడ్డి మరో 17 మంది సభ్యులు నూతన పాలకవర్గంగా నియమితులైనట్లు తెలిపారు. వీరు ఏడాది పాటు కొనసాగున్నారు. ఇదిలా ఉండగా నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. చుండూరు వెంకటేశ్వరరావును వినుకొండలోని వైసిపి కార్యాలయంలో సన్మానించారు. వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులని, శావల్యాపురం ఎంపిపిగా కారుమంచి సర్పంచ్‌గా పని చేశారని చెప్పారు. యార్డు పరిధిలోని ఈపూరు, శావల్యాపురం, బొల్లాపల్లి మండలాల్లో రైతులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

205 మంది మహిళలకు కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని తూపాడులో కేన్సర్ స్కానింగ్ సెంటర్‌ను ఎంపిపి తలతోటి రాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శోభారాణి మాట్లాడుతూ కేన్సర్‌ను ముందుగానే గుర్తింస్తే చికిత్స సులువన్నారు. ఈ స్కానింగ్ కేంద్రంలో 205 మంది మహిళలకు పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఒ చంద్రశేఖర్, ఎంపిడిఒ జాకీర్ హుస్సేన్, తహశీల్దార్ రమణ, నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రియాంక గీతాంజలి, డాక్టర్ గీతాంజలి, పద్మజ, సిహెచ్‌ఒ పద్మావతి, రత్నరాజ్యం, వైసిపి నాయకులు ఎం.కోటిరెడ్డి రత్తయ్య పాల్గొన్నారు


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి తలతోటి రాణి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి–ఈపూరు

మండలంలోని ఈపూరు, ఎ.ముప్పాళ్ల, ఊడిజర్ల, కొచ్చర్ల విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు, 11 కెవి, 33 కెవి లైన్ల మరమ్మతులు కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి షేక్ రఫీ శుక్రవారం తెలిపారు. తమకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి - అమరావతి

విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని విద్యుత్ ఎఇ కె.అశోక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు తమకు సహకరించాలని కోరారు.

'వైసిపి ఆగడాలు తిప్పి కొట్టాలి'


ఆర్థిక సాయం అందిస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

ప్రజాశక్తి–పెదకూరపాడు

వైసిపి ఆగడాలు తిప్పికొట్టాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని కాశిపాడులో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించగా శ్రీధర్ పాల్గొన్నారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా నెల కిందట అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న గ్రామానికి చెందిన మల్లెల శ్రీనివాసరావు కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని శ్రీధర్ అందించారు. కార్యక్రమంలో గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, రమేష్, గోపాలరావు, ఆంజనేయులు, సత్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

వైసిపి అసమర్థ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి నియోజవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము విమర్శించారు. పట్టణంలోని 3, 18 వార్డుల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అరవిందబాబు మాట్లాడుతూ అక్రమ మద్యం, మట్టి అక్రమ తవ్వకాలతో వైసిపి నేతల జేబులు నింపుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని అన్నారు. నల్లపాటి రామచంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి టిడిపి ద్వారానే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి శ్రీను వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో అరవిందబాబు, రామచంద్రప్రసాద్ తదితరులు

ఆలయ వార్షికోత్సవంలో అన్నదానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని 22 వార్డు గుండయ్య తోటలో శ్రీ సమయపురం పార్వతిదేవి వార్షికోత్సవాలు శుక్రవారం నిర్వహించి మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ వెంకాయమ్మ, నాయకులు బుజ్జి మేస్త్రి, ఎస్ఎస్.సుభాని, బి.సత్యనారాయణ, జె.మదన్‌మోహన్, మనోహర్, కాలేషా పాల్గొన్నారు.

అనన్య హాస్పిటల్ ఆధ్వర్యంలో రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - నరసరావుపేట

హాస్పిటల్స్ స్థాపించి 5వ వార్షికోత్సవం సందర్భంగా తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని అనన్య హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ పలమనాలజిస్ట్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్ థైరాయిడ్, ఊపిరితిత్తుల సమస్యలు తదితర పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రక్త పరీక్షలు, కాలి పుండ్లు నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులూ ఉచితంగా ఇస్తామని, పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రీఫిల్లింగ్ సెంటర్లతో

నష్టపోతున్న గ్యాస్ వినియోగదారులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పరిసర ప్రాంతాల్లో గృహ అవసరాలకు వాడే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ డీలర్స్ మంగళగిరిలో వివిధ ప్రాంతాల్లో ఉన్నారు. గృహ అవసరాలకు వాడే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు 14.2 కేజీలు చొప్పున గ్యాస్ వినియోగదారులు బుక్ చేసుకున్న వెంటనే ఇంటికి పంపిస్తారు.



అయితే మంగళగిరిలో గ్యాస్ రీఫిలింగ్ సెంటర్లు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఎల్పిజి గ్యాస్ సిలిండర్ నుండి అనధికారికంగా కేజీ, రెండు కేజీల చొప్పున గ్యాస్‌ను రీఫిలింగ్ సెంటర్లో అక్రమంగా వేరే చిన్న సిలిండర్లకు ఎక్కిస్తున్నారు. కేజీ రూ.150 -200 చొప్పున విక్రయాలు కొనసాగిస్తున్నారు. అయితే ఇక్కడకు ఎల్పిజి సిలిండర్లు ఎలా వస్తున్నాయనేది అర్థం కాని విషయం.

మంగళగిరి పట్టణంలో నాలుగైదు చోట్ల హెచ్.పీ గ్యాస్ డీలర్స్ ఉన్నారు. ఇండియన్ గ్యాస్ డీలర్స్ కూడా ఉన్నారు. రీఫిలింగ్ సెంటర్లకు నేరుగా గ్యాస్ బండలు వచ్చి చేరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. రీఫిలింగ్ సెంటర్లో పైకి పేరు మాత్రం గ్యాస్ స్టవ్ మరమ్మతులు, స్పేర్ పార్టులు విక్రయాలు అని బోర్డులుంటాయి. కానీ లోపల జరిగేదంతా అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ విక్రయాలు చేస్తున్నారు.

మంగళగిరి ప్రాంతంలో సుమారుగా 60,000 గ్యాస్ వినియోగదారులున్నారు. వీటిల్లో కనీసం నెలకు పదివేల సిలిండర్ల నుండి ఒక్కొక్క సిలిండర్ ద్వారా రెండు కేజీలు గ్యాస్‌ను తీస్తే, పదివేల కేజీలు గ్యాస్ దొంగిలించబడుతుంది. కేజీ రూ.200 చొప్పున బయట బ్లాక్‌న అమ్ముతున్నారు. నెలకు రూ. 20 లక్షల అక్రమ గ్యాస్ విక్రయాలు రీఫిల్లింగ్ సెంటర్‌ల నుండి జరుగుతున్నాయి.

విజలెన్స్ దాడుల్లో 100 సిలెండర్లు పట్టివేత

ఇటీవల విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రీఫిలింగ్ సెంటర్ లపై దాడి చేసి 100 సిలిండర్‌లకు పైగా పట్టుకున్నారు. ఇదంతా అధికారులు దాడులు చేసినప్పుడు మాత్రమే బయటికి వస్తున్నాయి. బయటికి రాని రోజులు ఎన్నో ఉన్నాయి. ఈ దందా వెనుక ఎవరున్నారనేది తేలాల్సి ఉంది. వాస్తవంగా గృహ అవసరాల కు వాడే గ్యాస్‌ను వినియోగదారుల ముందే కొలత పెట్టి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఇది ఎవరూ ఆచరించరు. అలా డెలివరీ చేయాలంటే కష్టంగా ఉంటుందని చెప్పుకొస్తారు. దీనివలన గ్యాస్ వినియోగదారులు నష్టపోతున్నారు. ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు 14.2 కేజీల సిలిండర్ రూ.1100 పైనే ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని వినియోగదారులకు నష్టం కలగకుండా చూడవలసిన బాధ్యత వారిపై ఉందని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

అదనంగా రూ.100 పైనే వసూలు

ఇది ఇలా ఉంటే గృహ అవసరాలకు వాడే గ్యాస్ వినియోగదారులు ప్రభుత్వం నిర్ణయించిన రేటు కంటే అదనంగా రూ.వంద చెల్లించాల్సి ఉంటుంది. పార్క్ రోడ్డులో ఉంటున్న గ్యాస్ డీలరు, పెదవడ్లపూడి సెంటర్లో ఉండే గ్యాస్ డీలర్లు డెలివరీ బాయ్స్ ఇష్టానుసారంగా సొమ్ము వసూలు చేస్తున్నారని తెలిసింది. దీనిపై వినియోగదారులు అనేక పర్యాయములు సంబంధిత అధికారులు దష్టికి తీసుకెళ్లినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందని వాపోతున్నారు. గ్యాస్ వినియోగదారులు ఎదుర్కొన్న సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

దాతల వితరణ అభినందనీయం : ఆలపాటి

ప్రజాశక్తి -తెనాలి



అన్నదాన కార్యక్రమంలో మాజీమంత్రి ఆలపాటి

పేదల కోసం సామాజిక సేవా దృక్పధంతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల నిర్వహణకు దాతలు సహకరించటం అభివనందనీయమని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక గెయిటీ థియేటర్ సమీపంలో, శివాజీచౌక్‌లోని కాళీమాత ఆలయం వద్ద నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో అన్నదాన కార్యక్రమాల్లో శుక్రవారం ఆలపాటి పాల్గొన్నారు. పట్టణానికి చెందిన కాట్రగడ్డ సుధాకర్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు కాట్రగడ్డ వెంకటేశ్వరరావు, తదితరులు అన్నదానం కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు దోహద పడుతున్నాయన్నారు. దానికి దాతల సహకారం గొప్పదన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, మహ్మద్ ఖుద్దూస్, అన్నాబత్తుని జయలక్ష్మి, జె.మహేష్, మాదల కోటేశ్వరరావు, టి.హరిప్రసాద్, కె.కనకరాంబాబు పాల్గొన్నారు.



చర్చి నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

చర్చి నిర్మాణ పనులను పరిశీలించి ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల పరిధి వరగాని గ్రామం అంబెడ్కర్ కాలనీ, హరిజన కాలనీల్లో నిర్మిస్తున్న చర్చి నిర్మాణ పనులను శుక్రవారం తాడికొండ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ అందరి మతాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమానంగా గౌరవిస్తారని తెలిపారు. దీనిలో భాగంగా దేవాలయాలు, చర్చిలు, మసీలు మరమ్మతులకు, పున: నిర్మాణాలకు నిధులు కేటాయించారని తెలిపారు. ఎన్నికల హామీలో భాగాంగా వరగాని గ్రామస్తులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు క్రీస్తు చర్చి నిర్మాణానికి రూ.60.74 లక్షలు, బాప్టిస్ట్ చర్చికి రూ.50లక్షల నిధులతో పనుల చేపట్టామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భవనం రాజశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎలమందరెడ్డి, చీలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏవో కిరణ్మయి

రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఎఒ

ప్రజాశక్తి - పెదనందిపాడు : మాండస్ తుపాను పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కాకుమాను మండల వ్యవసాయ అధికారిని కె కిరణ్మయి సూచించారు. శుక్రవారం వల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. బి.కె పాలెం, చినలింగాయపాలెం గ్రామాలలో ధాన్యం నూర్పిడుగులను పరిశీలించి, రైతులను తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అనంతరం కాకుమాను వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. రబీ సీజన్‌కు సంబంధించి ఎరువులకు కొరత లేకుండా అందుబాటులో ఉంచామని, అవసరమైన రైతులు ఆర్‌బికెల్లో సంప్రదించి తీసుకోవాలని కోరారు.



మ్యూజిక్ టీచర్ లక్ష్మీసునీతకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలి : ఎన్టీఆర్ శతాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ సంగీతం టీచర్ వి లక్ష్మి సునీతను ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో స్థానిక బోస్ రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో జరుగుతున్న ఉత్సవాలను పురస్కరించుకుని ఎన్టీఆర్ నటించిన ఇరుగు పొరుగు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే కళాకారుల సత్కారాల పండుగలో భాగంగా లక్ష్మి సునీతను సత్కరించారు. ఈ సందర్బంగా లక్ష్మి సునీత మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాల్లో పట్టణ పరిసర ప్రాంతాల్లోని కళాకారులనందరినీ సత్కరించటం విశేషంగా చెప్పారు. కార్యక్రమంలో బొమ్మిశెట్టి లక్ష్మీకుమారి, నంబూరి లక్ష్మి అలేఖ్య, మాజేటి దుర్గా శిరీష, బొంతు ధనలక్ష్మి, అరవేటి లక్ష్మీకుమారి, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎం.రాఘవరావు, బిటివిఎస్ నారాయణ, డి.భాస్కర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గుండిమెడలో స్వచ్ఛభారత్‌లో కెఎల్‌యు అధ్యాపకులు ఆర్.సుభాకర్ రాజు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్.



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత కూడా పాటించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్‌గా వచ్చే వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని కేఎల్ విశ్వవిద్యాలయంలోని ఫార్మాస్యూటికల్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఆర్. సుభాకర్ రాజు అన్నారు. శుక్రవారం కేఎల్ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో గుండెమెడ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వ్యక్తిగత, పరిసరాలు శుభ్రత, డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు రాకుండా దోమ కాటు నుంచి రక్షణ పొందడం, శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. కేఎల్ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ సెంథిల్ మురుగన్ పేర్కొన్నారు. అనంతరం మెల్లంపూడి గ్రామంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఉపాధి కల్పన శిక్షణ కేంద్రంలో ప్లంబింగ్, హౌస్ వైరింగ్, టు, ఫోర్ వీలర్ రిపేరింగ్, ఏసీ రిపేరింగ్ తదితర కోర్సులలో ఉచిత శిక్షణ, వసతి సౌకర్యాలు కల్పించబడతాయని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సిహెచ్. హనుమంతరావు కోరారు. అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూతు రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ అబ్దుల్ బాసిత్ వాలంటీర్లను అభినందించారు. పి. సురేష్, జి. చంద్రశేఖర్, విజి కష్ణమూర్తి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ఐఎఎస్ అధికారికి సన్మానం

ప్రజాశక్తి-తాడేపల్లి



ప్రకాశం జిల్లా విశ్రాంత కలెక్టర్ విజయ్‌కుమార్ దంపతులను తాడేపల్లి విజయవాడ క్లబ్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన్ను గజమాలతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఆయన అభిమానులు పెద్దఎత్తున వివిధ జిల్లాల నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన ప్రభుత్వ సర్వీసులో ఉండగా తన సమయాన్ని బలహీన వర్గాల అభ్యున్నతికి కేటాయించారని చెప్పారు. భవిష్యత్తులో కూడా అదే ఒరవడిని కొనసాగించాలన ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత విజయకుమార్ మాట్లాడుతూ జిల్లాలు దాటి ఇంత దూరం వచ్చి అభిమానం చూపినందుకు అభినందనలు తెలిపారు.

పైపులైన్ లీకేజీతో పాట్లు

ప్రజాశక్తి-తాడేపల్లి : పైలెట్ ప్రాజెక్టు నుండి కృష్ణనగర్ వెళ్లే మంచినీటి పైపులైన్ నులకపేట సమీపంలో లీకైంది. దీంతో మట్టితో కలిసిన మురుగునీరు అంతటా రోడ్డుపై చేరడంతో వావానదారులు ఇబ్బందులుపడ్డారు. వాహనాలు జారడంతో వాహనదారులు కిందపడ్డారు. మరమ్మతుల కోసం రెండు మూడు చోట్ల గుంతలు తీయడంతో ఆప్రాంతమంతా బురదమయంగా మారింది.





పెద్ద కోనేరుకు పూర్వ వైభవం : ఎమ్మెల్యే ఆర్కే

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన పెద్ద కోనేరుకు పూర్వ వైభవం తీసుకువస్తానని ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి అన్నారు. పెద్ద కోనేరుకు మరమ్మతులు జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా కోనేరులో నీటిని తోడేస్తున్నారు. ఇందులో భాగంగా మరమ్మతు పనులను శుక్రవారం ఆర్కే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు శతాబ్దాల కాలమునాటి పెదకోనేరుకు పూర్వ వైభవం తీసుకు వస్తానని తెలిపారు. సిజిఎఫ్ నిధులు రూ.కోటితో ప్రహరీ, మెట్లు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ రామకోటిరెడ్డి, కార్పొరేషన్ ఇంజనీర్ కష్ణారెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్‌ని గుర్తించి పాఠశాలల్లో చేర్చాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



పల్నాడు జిల్లాలో బడి మాని వేసిన పిల్లలు, బడి బైట ఉన్న పిల్లల్ని గుర్తించి తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఎస్. ఆర్. శంకరన్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివద్ధి పథకాల పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు బడి మానివేసిన పిల్లలను బడిలో చేర్పించి చదువుకునేలా స్పెషల్ డ్రైవ్ తరహాలో చర్యలు తీసుకోవాలని ఎమ్.ఇ.ఒ లను ఆదేశించారు. అంగన్‌వాడీ సెంటర్, సబ్ సెంటర్లను తప్పని సరిగా తనిఖీలు చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలకు తప్పని సరిగా పరీక్షలు చేసి, సకాలంలో వారికి పౌష్టిక ఆహారం అందించి ఆరోగ్య పరిరక్షణకు కషి చేయాలని అంగన్ కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం లును ఆదేశించారు. హౌసింగ్ కార్య క్రమాన్ని మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు వీలుగా మూడు ఎకరాలు పైన ఉన్న జగనన్న కాలనీల్లో తప్పని సరిగా 15 రోజుల్లో బ్రిక్ మేకింగ్ యూనిట్స్ ను ఏర్పాటు చేసి లబ్ధి దారులు ఇళ్ళు నిర్మించు కునేల చైతన్యం తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, హౌసింగ్ పీడీ వేణు గోపాల రావు, మండల ఎంపిడిఒలు, , మండల కో- ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్‌గా లాడ్జి సెంటర్

నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోని లాడ్జ్ సెంటర్‌ను అంబేద్కర్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం లాడ్జి సెంటర్‌లోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, అమరావతి రోడ్డులోని బి.పి మండల్ విగ్రహ నిర్మాణ స్థలాన్ని మేయర్, నగర పాలక సంస్థ అధికారులు, దళిత సంఘాల నాయకులు, బి.సి సంఘాల నాయకులతో కలిసి పర్యటించారు. మేయర్ మాట్లాడుతూ అంబేద్కర్, బిపి మండల్ వంటి వారి స్పూర్తితో సిఎం జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అన్ని వర్గాల ప్రజల బాధలను ప్రత్యక్షంగా చూసి, వారు అభివృద్ధి చెందటానికి రాజ్యాంగంలో ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించారన్నారు. అలాగే బి.పి మండల్ బి.సిల రిజర్వేషన్లకై ఎంతో పోరాటం చేసి, ప్రత్యేకంగా రిజర్వేషన్లు సాధించారన్నారు. అటువంటి మహనీయులు దేశానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని గుంటూరు నగరంలో వారి విగ్రహాల ఐల్యాండ్‌లు అత్యంత సుందరవనంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఇకనుంచి లాడ్జి సెంటర్‌ను అంబేద్కర్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని తెలియచేశారు. విగ్రహం సర్కిల్ చుట్టూ అంబేద్కర్ సెంటర్ అని బోర్డులు ఏర్పాటు చేసి, గ్రీనరీ, రైలింగ్ ఆధునికరించుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అలాగే నాజ్ సెంటర్, గుజనగుండ్ల, బస్టాండ్ సెంటర్లలో జంక్షన్లను కూడా ఆధునికరించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు బోడపాటి ఉషారాణి కిషోర్ కుమార్, మల్లెబోయిన శ్రీవల్లి, ఈచంపాటి వెంకటకృష్ణ, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, సిటీ ప్లానర్ మూర్తి, ఈ.ఈ సుందరరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని సర్కిల్‌ను పరిశీలిస్తున్న మేయర్



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా

సమన్వయంతో అభివృద్ధి ప్రణాళికలు

జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామ, బ్లాక్, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికల తయారీపై నూతన గుంటూరు జిల్లాలోని జెడ్పిటిసిలు, ఎంపిపిలు, వివిధ శాఖల అధికారులకు శుక్రవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఒక్కరోజు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, వైస్ ఛైర్మన్ బత్తుల అనురాధ, డిప్యూటీ సిఇఒ వి.సుజాత, డిపిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ పి.ఎస్.పద్మాకర్, అకౌంట్స్ ఆఫీసర్ జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ శిక్షణలో హెనీ క్రిస్టినా మాట్లాడుతూ మహాత్మాగాంధీ కన్నకలలు నెరవేరటానికి గ్రామాల్లోని ప్రజలందరూ సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధి చెందే విధంగా గ్రామ పంచాయతీ ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రణాళికల తయారీలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు తయారు చేసుకుంటే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ముఖ్యంగా పేదరికం లేని, ఆరోగ్యవంతమైన, పిల్లలు మహిళలతో స్నేహపూర్వకంగా, నీరు, పరిశుభ్రత, పచ్చదనం మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలు ప్రణాళికలో ఉంటే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు.

కెఎల్‌యులో ఘనంగా అంతర్జాతీయ గణిత సదస్సు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



సావనీర్ ఆవిష్కరిస్తున్న విసి డాక్టర్ జి పార్థసారధి తదితరులు

కెఎల్ విశ్వవిద్యాలయంలోని గణిత విభాగం రెండవ అంతర్జాతీయ సదస్సును శుక్రవారం ప్రారంభించారు. మొదటి రోజు సదస్సుకు దేశ విదేశాల నుండి గణిత శాస్త్ర వేత్తలు, నిపుణులు, పరిశోధన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ , సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం, సదస్సు కన్వీనర్ డాక్టర్ బి.వి.అప్పారావు, పరిశోధన విభాగం డీన్ డాక్టర్.బి.జయకుమార్ సింగ్, ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్. బి.నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రూపొందించిన సావనర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సదస్సు కన్వీనర్ డాక్టర్ బి.వి.అప్పారావు మాట్లాడుతూ ఇంజనీరింగు, సైన్స్ విద్యలో గణితం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో జరుగుతున్న గణిత అంతర్జాతీయ రెండవ సదస్సు కెఎల్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరగడం ఆనందంగా ఉందన్నారు. దేశ, విదేశాల నుండి వచ్చిన గణిత మేథావులతో పాటు ఆన్ లైన్ ద్వారా కూడా సదస్సుకు హాజరయిన ప్రముఖులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా గణిత మేథావులు, కంప్యూటర్ సైన్స్‌లలో సాధించిన పురోగతిని అధ్యాపకులకు ఎప్పటికప్పుడు అందించడం ద్వారా ఇంజనీరింగు, సైన్స్ విద్యార్థులకు అధునాతన టెక్నాలజీని మరింత చేరువ చేయడం జరుగుతుందన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం మాట్లాడుతూ గణిత శాస్త్రం యొక్క పాత్రను కత్రిమ మేధస్సులో జరిగే పరిశోధనల గురించి వివరించారు. ఎపి శాస్త్ర, సాంకేతిక టెక్నాలజీ విభాగం కార్యదర్శి డాక్టర్.వై.అపర్ణ, ఎపి సైన్స్ సిటీ సిఇఒ డాక్టర్.కె.జయరామి రెడ్డి, ఆమెజాన్ మార్కెటింగ్ బాధ్యులు నగేష్ బలివాడ ఆన్ లైన్ ద్వారా ప్రసంగించారు. శాస్త్ర సాంకేతిక రంగాలకు చేయూతనివ్వడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్. బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గణితం ఇంజనీరింగు విభాగాలలో జరుగుతున్న పరిశోధనలు రాబోయే తరాలకు ఉపయుక్తంగా ఉంటూ సమాజానికి మేలు చేసేవిగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన గణితం , సైన్స్‌లను జోడించి చేసిన పరిశోధన పత్రాల యొక్క విశ్లేణలను సదస్సులో ఆవిష్కరించారు.

సమగ్ర శిక్ష ఎఎస్‌ఒ పోస్టుకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా సమగ్రశిక్ష కార్యాల యంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుకు(1) ఫారెన్ సర్వీసు టర్మ్స్, నిబంధనలు అనుసరించి, పనిచేయటానికి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నటుల సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. 2022 జులై 1 నాటికి 50 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన, గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 12 నుండి 14 సాయంత్రం 5 గంటలలోపు డిఇఒ కార్యాలయంలో అందచేయాలని, అన్ని విద్యార్హత, ధృవపత్రాలతో వారు పనిచేస్తున్న అధికారితో సంతకం చేయించి అందించాలన్నారు. ఇతర వివరాలకు samagrasikshaguntur.blogspot.com వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి

విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హెూదాలో నాడు ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన(సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ జిల్లా 2వ మహాసభ దొడ్డా గంగాధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 4 ఏళ్ళు కావస్తున్నా హామీలు అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు.కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, పదేళ్ల సర్వీస్ ఎరియర్స్ వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికులకు గత 4 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న పెయిడ్ హాలిడేస్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. షిఫ్ట్ ఆపరేటర్లను ఫీల్డ్ వర్క్‌కి వినియోగించడం సరికాదన్నారు. అనంతరం 14 మందితో నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి.పవన్, జి.నాగరాజు గౌరవాధ్యక్షులుగా బి.లక్ష్మణరావు, కోశాధికారిగా కె.రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దొడ్డా గంగాధర్, సహాయ కార్యాదర్శిగా పవన్, మధు, నాగరాజు ఉపాధ్యక్షులుగా వర్మ, స్టాలిన్, రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ఎన్నికైన నూతన కమిటీ